మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
10 నవంబర్ 2026
పేజీలు :6
@mvaartanews
www.mivaartanews.com

సత్తుపల్లి జి.ఎం ఆఫీస్ లో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్ల ఏర్పాటుకు జి.ఎం వెంకటాచారి కృషి

- ఏరియా కార్మికుల తరపున జి.ఎం కు కృతజ్ఞతలు
- ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి నవంబర్ 09 మీ వార్త టౌన్ రిపోర్టర్

సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్ ల ఏర్పాటుకు కృషి చేసిన జనరల్ మేనేజర్ వెంకటాచారి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి ఏరియా ఉద్యోగుల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్.తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా నుండి సింగరేణి సంస్థ వార్షిక ఉత్పత్తి లక్ష్యంలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతున్నప్పటికీ



ఉద్యోగుల సౌకర్యార్థం సత్తుపల్లి ఏరియా జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు లేకపోవడం వల్ల ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకి కొత్తగూడెం వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భంలో కార్మికుల పక్షాన ఐఎన్టీయూసీ యూనియన్ అభ్యర్థన మేరకు ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి చొరవతో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మరియు సింగరేణి సంస్థ డైరెక్టర్ లను ఒప్పించి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని డిపార్ట్మెంట్ల ఏర్పాటుకు కృషి చేశారని తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ సత్తుపల్లి ఏరియాలో ఉద్యోగుల సౌకర్యం డిస్పెన్సరీ ఆధునికరణ , సింగరేణి గ్రౌండ్ , స్విమ్మింగ్ పూల్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి మాట్లాడుతూ ఏరియాలో రక్షణ , నాణ్యతతో కూడిన బొగు ఉత్పత్తి , రవాణా సాధిస్తూ సింగరేణిలో సత్తుపల్లి ఏరియాను అగ్రగామిగా నిలుపుటకు ఉద్యోగులందరూ కృషి చేయాలని తెలియజేస్తూ కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం ఎప్పుడూ సహకరిస్తుందని తెలియజేశారు.

మూల ఆదివాసుల సమస్యలపై ఎమ్మెల్యే మౌనం వీడాలి!

అసెంబ్లీలో గళమెత్తి ఆదివాసులకు న్యాయం చేయాలి -- లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్

- అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలి

చర్ల, నవంబర్ 09 మీ వార్తా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో మూల ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా మౌనం వీడి అసెంబ్లీలో గళమెత్తాలని లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని మూల ఆదివాసీ గ్రామాలను లోక్ రక్షక్ పార్టీ నాయకత్వం సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అడవినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న మూల ఆదివాసుల సామాజిక గుర్తింపు, భూమి హక్కులు నేటికీ ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరమన్నారు. గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల



పట్టాల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

అర్హులైన మూల ఆదివాసులందరికీ తక్షణమే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సాగులో ఉన్న అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులపై అటవీ అధికారులు చేస్తున్న దౌర్జన్యాలు, భౌతిక దాడులు, వేధింపులను వెంటనే నిలిపివేయాలని, అక్రమంగా నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తివేయాలని కోరారు.

రెవెన్యూయేతర ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించాలని, గ్రామాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, అంగన్‌వాడీ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మూల ఆదివాసుల సమస్యలు రాజకీయ ఎజెండాగా మారినప్పుడే వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే ఆదివాసుల సమస్యలపై తన బాధ్యతను గుర్తించి శాసనసభలో ప్రస్తావించాలని సూచించారు. గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలతో పాటు అటవీ అధికారుల వేధింపులు, అక్రమ కేసుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా అసెంబ్లీలో చర్చించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మూల ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం, భూమి హక్కులు, సామాజిక గుర్తింపు కోసం లోక్ రక్షక్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కొండా చరణ్, పద్దం నంద స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ అగ్ర నాయకులు కొండా ప్రమోద్, చర్ల మండల అధ్యక్షులు ఎస్.కె. జహరుద్దీన్ భాష, ఆదివాసీ రక్షణ సంఘం నాయకులు జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూసుగుప్పలో అస్తవ్యస్తంగా మౌలిక వసతులు

- అంగన్‌వాడీ భవనాలు లేక మేకలకు నిలయాలుగా శిథిల భవనాలు
- పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు కరువు..

తాళాలు తెరుచుకోని పంచాయతీ కార్యాలయం

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

చర్ల, నవంబర్ 9: మీ వార్తా ప్రతినిధి

చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామ పంచాయతీలో కనీస మౌలిక వసతులు కరువై ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు.

మండల కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా బీజేపీ నాయకులు పూసుగుప్ప గ్రామ పంచాయతీలో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న దయనీయ పరిస్థితులను గుర్తించి సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామంలోని పాత అంగన్‌వాడీ భవనాలు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారడంతో ప్రస్తుతం మేకలకు ఆశ్రయాలుగా మారాయని నాయకులు తెలిపారు. మరోవైపు పిల్లర్ల నిర్మాణం చేపట్టి మధ్యలోనే నిలిపివేసిన అంగన్‌వాడీ భవనం పూర్తికాకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఒకే భవనంలో నిర్వహిస్తున్నప్పటికీ విద్యార్థులకు కనీసం





తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం విచారకరమన్నారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, ఒక ఉపాధ్యాయుడు క్రమం తప్పకుండా విధులకు హాజరుకావడం లేదని, దీనివల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందని ఆరోపించారు.

పంచాయతీ కార్యాలయం నిత్యం తాళాలు వేసి ఉంటోందని, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. కార్యాలయంలో కనీస మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

పూసుగుప్ప పంచాయతీలో నెలకొన్న సమస్యలపై సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేసినట్లు బీజేపీ నాయకులు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని, పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యాలయాన్ని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని ఏ గ్రామంలోనైనా ప్రజలు మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో చర్ల మండల బీజేపీ అధ్యక్షుడు నుపా రమేష్, ప్రధాన కార్యదర్శి బి. సందీప్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గునూరి రమణ, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు, ప్రచార సహ కన్వీనర్ నుపా లక్ష్మణ్, మండల కార్యదర్శి ఎం. శ్రీనివాసాచారి, మండల యువ మోర్చా నాయకుడు పర్సిక వినయ్, మండల కమిటీ సభ్యులు చి. విశ్వనాథ్, కల్లూరి నాగేంద్ర, కుప్ప మాధవరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

- గిద్ద వారి గూడెం గ్రామ సర్పంచ్ వీసాల

కారేపల్లి నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:



, గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు అభివృద్ధి ప్రధానలక్ష్యంగా పనిచేస్తున్నట్లు గిద్ద వారి గూడెం గ్రామ సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గిద్ద వారి గూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు స్టిక్కర్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు చేసిన పైకంతో ఇల్లు నిర్మించుకొని ఎంతో ఆనంద ఉత్సాహలమధ్య దీపావళి పండుగ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుకి ప్రభుత్వ పథకాలు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడంతో పాటు పంచాయతీలో మౌలిక వసతులు కల్పించినందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ దేగల ధనలక్ష్మి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, నవంబర్09మీ వార్త అర్ సి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సత్తుపల్లిలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్,రెడ్డి,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల నినాదాలతో ప్రభుత్వ క్యాంపు కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.

జేవిఆర్ ఓసి-2కు ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు

- ఘనంగా విజయోత్సవ సంబరాలు



సత్తుపల్లి నవంబర్ 09 మీ వార్త ఆర్ సి

సత్తుపల్లిజేవిఆర్ ఓసి-2 (జేవిఆర్ ఓసి-××) బొగ్గు గనికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు (అవార్డు) లభించిన సందర్భంగా సత్తుపల్లి ఏరియాలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గౌరవనీయులు శ్రీ సరికొండ వెంకటాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జేవిఆర్ ఓసి-2 అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు మరియు డీఎల్ఆర్ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయానికి కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు మరియు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. సమష్టి కృషి, అంకితభావం, సమన్వయంతో సాధించిన ఈ విజయం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవాలను జరుపుకున్నారు.

కొత్తూరులో దీపావళి వెలుగులు .

- ప్రజల మధ్య ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ !

సత్తుపల్లి నవంబర్ 09 మీవార్త టౌన్ రిపోర్టర్



ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీలో తొలి దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్తూరు దీపావళి పండుగ వెలుగులతో కొత్తూరు గ్రామం పులకించిపోయింది.



గ్రామంలోని ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీలో నిర్వహించిన తొలి దీపావళి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ప్రజలతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే రాకతో కాలనీలో పండుగ సందడి మరింత పెరిగింది. ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి పండుగ వేడుకల్లో పాల్గొనడం స్థానికులను ఆనందపరిచింది.కొత్తగా ఏర్పాటైన కాలనీలో తొలి దీపావళి వేడుకలు నిర్వహించుకోవడం స్థానిక కుటుంబాల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. దీపాల వెలుగులు, పండుగ వాతావరణం, ప్రజల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు సందడిగా సాగాయి.ప్రజలతో మమేకమై.వారి సంతోషంలో భాగస్వాములై.. పండుగ వేళ ప్రజల మధ్య గడిపిన ఎమ్మెల్యే పర్యటన కాలనీ వాసులకు ప్రత్యేక అనుభూతిని మిగిల్చింది. కొత్తూరులో జరిగిన ఈ తొలి దీపావళి సంబరాలు గ్రామ ప్రజల మదిలో మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

కారేపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్.

కారేపల్లి నవంబర్ 09 మీ వార్త ప్రతినిధి:



కారేపల్లి ఎస్సైగా వి రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కారేపల్లి ఎస్సై గా పనిచేస్తున్న బైరు గోపి బదిలీ కావడంతో ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా ఏం చేస్తు రమేష్ బదిలీపై కారేపల్లి వచ్చారు.

మాదారంలోఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

కారేపల్లి నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:



సింగరేణి మండలం మాదారం పంచాయతీ పరిధిలో గోవింద్ తండా గ్రామం నందు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారు బానోత్



రమాదేవి కోటేష్ పస్తాం యాకమ్మ శంకర్ గార్ల కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు సోమవారంమాధరం సర్పంచ్ ఉమా నరేష్ గ్రామస్తులు నిర్వహించారు.ఇందిరమ్మ లబ్ధిదారులతో ఘనంగా దీపావళి సంబరాలుజరిపి అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు సర్పంచ్ దంపతులు అందజేశారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామదాసు నాయక్ నేతృత్వంలో శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సింగరేణి మండలం అభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోఉప సర్పంచ్ బానోత్ లాలుమంగాఇందిరమ్మ డైరెక్టర్లు అజ్మీర నరేష్ కిలారి లక్ష్మి అప్పారావు బట్టు నరసయ్య బానోత్ నాగేష్ భూతం రామచందర్ గ్రామ పెద్దలు పాపా నాయక్ పస్తాం వెంకన్న అజ్మీర శారద రావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- ప్రజా ఉద్యమాలే ఊపిరిగా భావించిన నేతలు

- న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్



కారేపల్లి నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:

ప్రజా సమస్యలే ఎజెండాగా ప్రజా ఉద్యమాలే ఊపిరిగా భావించిన నేతలు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని నూ డెమొక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అమరవీరుల సంతాప సభలలో భాగంగా సింగరేణి మండలం మాదారం గ్రామంలో సోమవారం అమరులుకామ్రేడ్ బిక్కుమియా తుమ్మలపల్లి హనుమంతరావుల స్మారకస్తూపం పై జెండా ఎగురవేశారు. ఈ ప్రాంతంలో అమరులైన కామ్రేడ్ మాజీ ఎంపీటీసీ ధారావత్ కసన తుమ్మలపల్లి అప్పయ్య శ్రీను రామచంద్రయ్య కాలియా సాంగ్ వెంకన్న తిరుమలగిరి శ్రీను ఉప్పలయ్య ఫూల్ సింగ్ తదితర అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యవసాయ కూలీరెట్లు పెరగాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని పాలేర్ల వేతనాలు పెరగాలని వెట్టిచాకిరి అరికట్టాలని అమరులైన నేతలు ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. మైనింగ్ భూ నిర్వాసితుల సమస్యలపై కార్మికవేత్తనాలపై గ్రామ అభివృద్ధికై పోడు భూముల సమస్యలపై తదితర సమస్యలు పరిష్కారం కావాలని పోరాడారన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక పోరాటాలలో నిర్బంధాలను ఎదుర్కొ అసువులు బాసినారిని నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం అయ్యేంతవరకు వారి ఆశయ సాధన కోసం నేడు జరుగుతున్న పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్ వై జానకి బి వీరు గడ్డం వెంకన్న సతీష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధనకు సింగరేణి నుంచి భారీగా తరలిరావాలి

-మున్నూరు కాపు కులబాంధవులకు జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల పిలుపు



కారేపల్లి,నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:

మున్నూరు కాపు సంఘం సింగరేణి మండల కమిటీ సమావేశం ఆదివారం పగడాల మంజుల నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 15న ఖమ్మం పట్టణంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించనున్న మున్నూరు కాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించారు. సింగరేణి మండలం పరిధిలోని మున్నూరు కాపు కులబాంధవులంతా కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల పిలుపునిచ్చారు.కులబాంధవుల మధ్య ఐక్యత,ఆత్మీయత,పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.వన సమారాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అదే రోజు మధిర పట్టణంలో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సైతం కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు గమిడి నరసింహారావు,ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, నాయకులు కడియాల సుధాకర్,శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

- సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య సిబ్బంది అవగాహన

చర్ల: నవంబర్ 9 మీ వార్తా ప్రతినిధి

చర్ల మండలంలోని ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వాటి లక్షణాలు, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా చేతులను శుభ్రం చేసుకునే సరైన పద్ధతులను విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించి నేర్పించారు.

అనంతరం విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.



ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, భోజనానికి ముందు, మరుగుదొడ్లకు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకుని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, ఆరోగ్య సహాయకుడు నరసింహారావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చల్లగళ్ల నరసింహారావు

- ఈ నెల 16న ప్రమాణ స్వీకారం.. అధికారిక ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు

సత్తుపల్లిసత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చల్లగళ్ల నరసింహారావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయడంతో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చల్లగళ్ల నరసింహారావు ఈ నెల 16వ తేదీన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ వచ్చిన చల్లగళ్ల నరసింహారావుకు కీలకమైన బాధ్యత దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న చల్లగళ్ల నరసింహారావు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పంటల విక్రయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించడం వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తారని ఆశిస్తున్నారు.ఈ నెల 16న జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. చైర్మన్‌గా చల్లగళ్ల నరసింహారావు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.





దాతల ఔదార్యం విద్యార్థులకు ప్రోత్సాహం

- కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ

చర్ల, నవంబర్ 9: మీ వార్త ప్రతినిధి

వనవాసి కళ్యాణ పరిషత్తు కి దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ సూచించారు.

హైదరాబాద్‌కు చెందిన పట్నాల జానకిరాం, మల్లీశ్వరి దంపతులు తమ కుమారుడు వంశీ ఫణీంద్ర, కోడలు నవ్యశ్రీ, మనవడు విరాజ్ కార్తికేయల తాతయ్య, అమ్మమ్మలతో పాటు గరిగ సత్తెమ్మ జ్ఞాపకార్థం కొమరం భీం విద్యార్థి నిలయానికి అర క్వింటా బియ్యం అందజేశారు. దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల కూరలతో విందు భోజనం, స్వీట్లు, పండ్లు ఏర్పాటు చేశారు.

విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ.. దాతలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని అన్నారు. విద్యార్థుల చదువుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉపాధ్యాయులతో చర్చించి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. అప్పుడే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు.





హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ జానకిరాం, మల్లీశ్వరి దంపతులు ప్రతి ఏటా ఇక్కడి విద్యార్థులకు వితరణ అందించడం అభినందనీయమన్నారు. మారుమూల అటవీ ప్రాంత గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులను వసతిగృహంలో చేర్చుకుని నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి మళ్లించకుండా చదువుపైనే ఏకాగ్రత చూపాలని, విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.

విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ.. దాతలు అందిస్తున్న సహకారానికి తగిన ప్రతిఫలంగా విద్యార్థులు బాగా చదివి సంస్థతో పాటు తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. దేశవ్యాప్తంగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల కోసం 443 విద్యార్థి నిలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇవన్నీ దాతల సహకారంతోనే కొనసాగుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తోడ్పడుతున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, శబరి బాలికల నిలయ కార్యదర్శి బండా స్వరూపరాణి, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ సంతోష్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

-ఆరు గ్యారంటీలతోపాటు అదనపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పేద కుటుంబాల్లో ఆనందం..

- కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులతో పేదలకు భరోసా

-సీఎం నుంచి మంత్రుల వరకు సత్సంబంధాలు కలిగిన నేత ఎమ్మెల్యే మాలోత్ రాందాస్

కారేపల్లి నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కారేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి లబ్ధిదారుల సంతోషాలను చూసేందుకే దీపావళి సంబరాలను నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో నూతన రేషన్ కార్డులను సీఎం కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతోపాటు ప్రజల సంక్షేమం కోసం అదనపు కార్యక్రమాలను సైతం చేపడుతోందని నాయకులు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని, నూతనంగా పెన్షన్లు,రేషన్ కార్డుల మంజూరుతో అర్హులైన పేద కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.



ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు సత్సంబంధాలు కలిగి, నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తి,అడ్డగోడ ఐలయ్య,భూక్య రంజిత్ కుమార్,సురేందర్ మనియార్,గుగులోత్ భీముడు,పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్,గమిడి నర్సింహారావు,హనీఫ్,రెడ్డి బోయిన జగ్గయ్య, సర్పంచులు బానోత్ హీరాలాల్,ఈసం మోతీరస్వామి,దండు ప్రవీణ్, గుగులోత్ వరలక్ష్మి రాజు, భూక్య బాలు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

- స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులతో సమావేశంలో పాల్గొన్న టీజేఎంయూ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ గారు

- జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్

- జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే టీజేఎంయూ లక్ష్యం

- భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్

చర్ల నవంబర్ 9 మీ వార్తా ప్రతినిధి

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు, ప్రభుత్వం కల్పించాల్సిన సంక్షేమ పథకాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల సాధన కోసం యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ టీజేఎంయూలో సభ్యత్వాలు తీసుకోవాలని, ప్రతి సభ్యుడికి యూనియన్



అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

అనంతరం స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ గారు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల మధ్య పత్రికలు, హోదాలు, స్థాయిల పేరుతో విభేదాలు సృష్టించడం వల్ల ఐక్యత దెబ్బతింటోందని అన్నారు. ఈ విభేదాలను కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార వర్గాలు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటూ నిజాయితీగా ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు.

జర్నలిస్టుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల వారి హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే జర్నలిస్టులందరూ ఒకే వేదికపైకి వచ్చి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్ల క్రితమే తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ నాయకత్వంలో యూనియన్లో కొనసాగాలని నిర్ణయించుకున్నానని తెలిపారు.

స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులంతా టీజేఎంయూలో చేరి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చర్ల మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సారపాక, తాళ్ళగొమ్మురు గ్రామంలో జరిగే 2వమహాసభలో చర్ల మండలానికి యూనియన్ అధ్యక్ష పదవి మా స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు కేటాయించి, మండల అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం కల్పించాలని సభ్యుల తరపున విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన జి. రామలక్ష్మణ్ గారు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో ఉచిత విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు టీజేఎంయూ సిద్ధంగా ఉందన్నారు.

స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు యూనియన్ తరఫున నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరించి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టీ రమణ , కోశాధికారి డీ విష్ణు , ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ అశోక్ పాల్గొన్నారు.

సామాన్య కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

దమ్మపేట నవంబర్ 9 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

123 మంది లబ్ధిదారులకు రూ.1.02 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ ,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనినెరవేరుస్తున్నాం .

సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు .దమ్మపేట మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 87 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.87 లక్షల 10 వేల 92 విలువైన చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మరో 36 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల 60 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేస్తుందని గతంలో ప్రతిపక్షాలు చేసిన ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ రోజు 87 మంది ఆడబిడ్డల కుటుంబాలకు అందించిన చెక్కులే ప్రభుత్వ



చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల మురసు తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట నియోజకవర్గంలో భారీగా నష్టం జరిగిందని తెలిపారు. వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు ,చెరువులు ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విపత్తు సంభవించిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు రోడ్ల మరమ్మతులు ,చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు.

కేవలం రెండు రోజుల్లోనే నియోజకవర్గానికి అవసరమైన నిధులు కేటాయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాన్య కుటుంబాలకు కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజల అవసరాలను గుర్తించి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

నెమలిపేట ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట నవంబర్ 9 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

35 లక్షలతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన.. త్వరలో కాలువకు ఇరువైపులా కాంక్రీట్ గోడలు

దమ్మపేట మండలం

దమ్మపేట పంచాయతీ పరిధిలోని నెమలిపేట గ్రామ ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. గ్రామంలో రెండు రోజుల క్రితం క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించి కాలువపై ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో వర్షపు నీరు సక్రమంగా కిందకు వెళ్లక గ్రామం ముంపునకు గురవుతున్న విషయాన్ని



గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఎమ్మెల్యే చొరవతో కేవలం రెండు రోజుల్లోనే నిర్మాణానికి అనుమతులు రావడంతో ఈరోజు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

అంతేకాకుండా వర్షపు నీరు గ్రామంలోకి రాకుండా కాలువకు ఇరువైపులా పటిష్టమైన కాంక్రీట్ గోడలు నిర్మించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ , స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు , టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు , మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వార్డు మెంబర్లు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను నష్టాల పరిశీలనలో ఎమ్మెల్యే జారె

దమ్మపేట నవంబర్ 9 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి అధికారులకు ఆదేశం.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి.

దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి ఇటీవల మురసు తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కోతకు గురైన రహదారులు, చెరువులు, వంటకాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .తుఫాను కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను పరామర్శించి



వారికి భరోసా కల్పించారు. పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులు గ్రామాల్లో పంట నష్టాన్ని త్వరితగతిన అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్వహించిన మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడకం లక్ష్మి నూతన



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు ,మండల నాయకులు ,స్థానిక నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గంగారం తండా గ్రామం లో సీఎం జన్మదిన వేడుకలు...

- ఇందిరమ్మ ఇళ్లలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ..ఇమ్మడి



కారేపల్లి నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి:

సింగరేణి మండలం...గంగారం తండా గ్రామం లో ప్రజా ప్రభుత్వ రథసారధి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించినారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు కాల్చి దప్పు మేళాలతో కార్యకర్తలుకేరింతలు వేసినారు.ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ...నియోజక వర్గం లో పెద్ద ఎత్తున వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ నాయకత్వంలో పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందడం తో లబ్ధి దారుల మొహంలో శ్రీచిరునవ్వు వికసించింది అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోలి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి గూడు కట్టి గూడు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మళ్ళీ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తధ్యం అని అన్నారు ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

నేటి నుండి కామేపల్లి లో కార్తీకమాస ఉత్సవాలు ప్రారంభం

- ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ

కామేపల్లి, నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి :



శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాస ఉత్సవాలు మంగళవారం ఉదయం నుండి కామేపల్లి లో ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ సోమవా రం తెలిపారు.ఈ సందర్భం గా స్థానిక శ్రీ గురు హరిహర మందిరంలో జరిగే ఉత్సవా ల్లో శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషే కం,పంచామృత అభిషేకా లు,హోమాలు జరుగుతా యని తెలిపారు.భక్తులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్య లో పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు.



ఖమ్మం, నవంబర్ 09,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపార సోదరులందరికీ నాయకులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి వ్యాపారవేత్త కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం వెల్లివిరియాలని, వ్యాపారాలు మరింత అభివృద్ధి చెంది ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని,అందరి జీవితాల్లో సంతోషం,శాంతి, సౌభాగ్యాలు నిండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెల్ల ప్రవీణ్,ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు,ప్రధాన కార్యదర్శి జి.వై. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పొదిలి జ్యోతి

దమ్మపేట నవంబర్ 9 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

- దమ్మపేట మండల ఆడబిడ్డకు జిల్లా స్థాయి బాధ్యతలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పొదిలి జ్యోతి నియామకం



దమ్మపేట మండలానికి చెందిన ఆడబిడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పొదిలి జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియ చేసింది.

దమ్మపేట ప్రాంతానికి చెందిన మహిళా నాయకురాలికి జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు లభించడం మండల కాంగ్రెస్ పార్టీకి ఎంతో గర్వకారణం. పార్టీ పట్ల ఆమెకున్న అంకితభావం, నిరంతర కృషి, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలకు ఈ నియామకం తగిన గుర్తింపుగా భావిస్తున్నాము.

ఈ సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ శ్రేణుల తరఫున పొదిలి జ్యోతి కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించటం జరిగినది.

కక్కిరాల రమేష్ దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు,చిన్నశెట్టిచిట్టిబాబు టౌన్ అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు
మండల ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమ్మినేపల్లి హైస్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు ఒకేషనల్ ఫీల్డ్ విజిట్





కామేపల్లి, నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పీఎం శ్రీ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకేషనల్ ఫీల్డ్ విజిట్ చేశారు.6,7 తరగతి 37 మంది విద్యార్థిని విద్యార్థులు,
14 మంది ఉపాధ్యాయులు కలిసి ఒకేషనల్ ఫీల్డ్ కు అశ్వరావుపేట మండలం నరసరావుపేట గ్రామం
లోని తెలంగాణ ఆయిల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పామాయిల్ ఉత్పత్తి చేసే పరిశ్రమకు వెళ్లి రైతుల నుండి సేకరించిన పామాయిల్ గెలల నుండి మొదటి గెలను ప్రోసిడింగ్ చేసి గింజలను,పీచు పదార్థాలను విడివిడిగా చేస్తుంది,పీచును మాడించి పవర్ జనరేట్ అవుతుంది, ఆయిల్ ముడిని వేరుచేసి ముడి ఆయిల్ ను ఎక్స్పోర్ట్ చేస్తున్న విధానంను అడిగి తెలుసుకున్నారు.రైతులకు గిట్టుబాటు ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు.పామాయిల్ సాగువలన రైతులకు ఎలాంటి నష్టం లేకుండా మంచి ఆదాయం వస్తుందని,ఎక్కువ మంది రైతులు పామాయిల్ తోటలను పెంచుతున్నరని విద్యార్థులు, ఉపాధ్యాయులకు వారు ఈ సందర్భంగా వివరించారు.
ఫ్యాక్టరీ నిర్వాహకులు విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు.
పాఠశాల హెచ్ఎం పి.జ్యోతి విజ్ఞప్తి మేరకు నిర్వాహకు లు సహకరించారు.
సంపూర్ణ అవగాన కల్పించారు.

వెలుగుమట్ల బాధితులపై కేసులు కాదు,ఇళ్లు కూల్చిన అధికారులపై కేసులు పెట్టాలి.

- మాపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి.
- బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి డాక్టర్ విశారదన్ మహరాజ్.





ఖమ్మం, నవంబర్ 9,మీ వార్త ప్రతినిధి.

వెలుగుమట్ల భూదాన భూముల పోరాటానికి సంబంధించి డాక్టర్ విశారదన్ మహరాజ్‌పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా వెలుగుమట్ల భూదాన భూముల్లో నివాసముంటున్న పేదలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున ఇళ్ల నుంచి బయటకు పంపించి ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించిన అధికారులు, ప్రభుత్వంపై కేసులు నమోదు చేయాల్సిందిపోయి, బాధితుల తరఫున పోరాడుతున్న తమపై కేసులు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. తమ పోరాటాల ఫలితంగా 300 మంది బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వం గతంలో చేసిన తప్పును అంగీకరించినట్లేనని పేర్కొన్నారు.తమపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకొని బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వెలుగుమట్లలో ఇంకా 20 ఎకరాల భూమి అందుబాటులో ఉందని అర్హులైన మిగతా బాధితులను గుర్తించి వారికి కూడా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ఇది అణగారిన కులాల ఆత్మగౌరవ పోరాటమని, స్థానిక ఎమ్మెల్యే ఇకనైనా తన వైఖరిని మార్చుకొని మిగిలిన అర్హులైన బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రముఖ న్యాయవాది వంజాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోరాట యోధులపై పెట్టిన తప్పుడు కేసులను పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు గర్జన్, జేఏసీ జిల్లా కన్వీనర్ కేతవరపు కృష్ణారావు,కో-కన్వీనర్ రాజేష్, కమిటీ సభ్యులు కటకం లక్ష్మి,కృష్ణ,ఉదయ్, నవ్య,నరేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

లింగాపురంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా

- 20 మంది పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ
- ఉప సర్పంచ్ నరేష్

చర్ల, నవంబర్ 9: మీ వార్త ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. గ్రామంలోని నిరుపేదలు, దివ్యాంగులు, అత్యంత వెనుకబడిన గిరిజనులు, వృద్ధులు, నిరాశ్రయుల పరిస్థితులను పరిశీలించి, అర్హులైన వారికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మంజూరైన నిధులతో ఆర్థిక సహాయం అందించారు.

గ్రామంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను గుర్తించి, ఆరోగ్య, ఆహార భద్రత అవసరాలను తీర్చేందుకు మొదటి విడతగా మంజూరైన



నిధుల్లో 60 శాతానికి పైగా మొత్తాన్ని అత్యంత అర్హులైన లబ్ధిదారులకు కేటాయించారు. ఈ మేరకు మొత్తం 20 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చెక్కులను లింగాపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నరేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ పథకం ద్వారా గంప లక్ష్మి, పూజారి రామతులసి, పూనెం దీప్తి, వీరబోయిన రోహిణి, గౌర్ల లక్ష్మి, షేక్ సల్మా, పోడియం సోముడు, గౌర్ల భద్రమ్మ, కొంగర శేషమ్మ తదితర అర్హులైన పేద కుటుంబాలకు లబ్ధి చేకూరింది.

గ్రామ పరిధిలో ఇంకా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలు ఉన్నందున, ఆమోదం పొందిన గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళికను పరిశీలించి మిగిలిన అర్హులైన కుటుంబాలకు కూడా ఆరోగ్య, ఆహార భద్రత అవసరాల నిమిత్తం నిధులు అందించాలని మండల మహిళా సమాఖ్యకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహారావు, గ్రామ దీపిక సావిత్రి, ఓపీయూ రవణమ్మ, గ్రామ నిధుల పర్యవేక్షణ కమిటీ సభ్యులు సునీత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి NSF మహాధర్నా

- విద్యార్థుల హక్కుల సాధన కోసం ఈ నెల 13న చలో హైదరాబాద్ -- ఇందిరా పార్క్ వద్ద ఆందోళన
- ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి -NSF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్

కరకగూడెం నవంబర్ 09 మీ వార్త ప్రతినిధి :-

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు చీఖీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ మలిదశ ఉద్యమంలో 2009 నుంచి 2026 వరకు నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, పేద విద్యార్థులు అనేక విద్యా సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని హాస్టల్స్,

గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరడం, సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని, పౌష్టికాహార లోపం కారణంగా విద్యార్థులు రక్తహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సింగిల్ టీచర్ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలని చీఖీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు



విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఏజెన్సీ విద్యకు న్యాయం చేయాలి.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి.. ఇదే చీఖీ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో చీఖీ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, బాడిషా సువాస్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోగు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంట దీపావళి సంబరాలు.

- గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు.
- ప్రజలతో కలిసి పండుగ జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు.

ఖమ్మం,నవంబర్ 09,మీ వార్త ప్రతినిధి.

దీపావళి పండుగను పేద, మధ్యతరగతి కుటుంబాలతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని 44వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్, డివిజన్ అధ్యక్షులు మాచర్ల తిరుమలరావు అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, యువ నాయకులు తుమ్మల యుగంధర్ బాబు ఆదేశాల మేరకు, ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సూచనలతో గుడిపూడి జగదీశ్ ఆధ్వర్యంలో 44వ డివిజన్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతన గృహాన్ని పొందిన షేక్ నూర్జహాన్,సుభాని దంపతుల ఇంటికి కాంగ్రెస్ నాయకులు వెళ్లి వారితో కలిసి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ దీపావళి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుడిపూడి జగదీశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పండుగలను ప్రజలతో కలిసి జరుపుకోవడం ద్వారా ఆప్యాయత, సోదరభావం మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామని తెలిపారు.

మాచర్ల తిరుమలరావు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో భరోసానిస్తున్నాయని, ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందం చూడటమే నిజమైన పండుగ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అనంతరం నూర్జహాన్,సుభాని దంపతులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ సన్నబియ్యంతో వండిన భోజనాన్ని నాయకులకు ఆప్యాయంగా వడ్డించగా, అందరూ కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై





నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కెప్టెన్ బంజర లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కామేపల్లి, నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ ఆరెం అచ్చమ్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు హాజరుకాగా, ఉప సర్పంచ్ పవన్ కళ్యాణ్,గ్రామ శాఖ అధ్యక్షులు కాసిం, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- డిసెంబర్ 17 నుంచి 20 వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు పోటీలు.

ఖమ్మం, నవంబర్ -09,మీ వార్త ప్రతినిధి.





స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో డిసెంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో ఖేలో ఇండియా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణపై ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయస్థాయి పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు, సహాయక సిబ్బంది, సాంకేతిక నిపుణులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.పోటీ కోసం మొత్తం 134 మంది జిల్లాకు వస్తున్నారని ఇందులో 64 మంది క్రీడాకారులు, 20 మంది సహాయక సిబ్బంది, 20 మంది సాంకేతిక సిబ్బంది, 24 మంది క్రీడా వాలంటీర్లు, ఇతరులు ఉంటారని తెలిపారు. వీరికి అవసరమైన వసతి సదుపాయాల కోసం చెక్‌లిస్ట్ ప్రకారం మొత్తం 74 గదులను ముందస్తుగా బుక్ చేయాలని ఆదేశించారు.క్రీడాకారులు, సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు లేకుండా 22 వాహనాలను ఏర్పాటు చేయాలని, వాహనాలు, హోటళ్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.

స్టేడియంలో, ప్రతి హోటల్‌లో త్రాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి హోటల్‌కు ఒక లైజన్ అధికారిని నియమించి, సంబంధిత హోటల్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.పోటీలు జరిగే సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి చేరుకునే రహదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ఇతర మౌళిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. క్రీడా శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పోటీల సమయంలో క్రీడాకారులకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సమీప ఆసుపత్రుల్లో అవసరమైన పడకలను ముందుగానే రిజర్వ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రామానుజం, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఆర్టీఓ జగదీష్, ఫైర్ అధికారి బి.అజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

అర్జిల పరిష్కారం సత్వరమే చేయాలి.

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం, నవంబర్- 09,మీ వార్త ప్రతినిధి.



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఎల్నినో నేపథ్యంలో పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తికి, మిర్చికి 50 వేల రూపాయలు వరి పంటకు 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, కూరగాయల, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం మోటమర్రి గ్రామ సర్పంచ్ ఎం. సురేష్ గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా కొరకు అధికారికంగా అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మైన్స్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెనుబల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిఓ 59 దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సంబంధిత జిల్లా అధికారులను అడిగి, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలనీ, భూమి విస్తీర్ణం, హద్దులు, భూమి స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలనీ సూచించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలకు పరిష్కార వేదికనా...? అధికారుల కాలయాపనకు వేదికనా...?

- మూడు నెలలుగా అందిన దరఖాస్తులపై చర్యలేవి..? ఎన్ని ఫిర్యాదులు పరిష్కరించారు...? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి...?

- ప్రజావాణిలో వినతులు ఇస్తున్నా... పరిష్కారం మాత్రం శూన్యం...!

- కలెక్టర్ సార్.. మణుగూరుపై ఒక్కసారి ప్రత్యేక దృష్టి సారించండి.. ప్రజల గోడు వినండి...!

మణుగూరు నవంబర్ 09 మీవార్త ప్రతినిధి :



మణుగూరు ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి సత్వర పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మణుగూరులో కేవలం అర్జీలు స్వీకరించే కార్యక్రమంగానే మిగిలిపోతోందా? ప్రతి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజలు ఆశతో వచ్చి తమ సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు అందజేస్తున్నప్పటికీ, ఆ సమస్యలకు పరిష్కారం మాత్రం కనిపించడం లేదని పలువురు ఫిర్యాదుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మూడు నెలలుగా ప్రజావాణిలో అందజేసిన దరఖాస్తులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎన్ని సమస్యలను పరిష్కరించారు? ఎన్ని దరఖాస్తులను తిరస్కరించారు? ఎన్ని ఫిర్యాదులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకంతో ప్రజావాణికి వస్తున్న సామాన్య ప్రజలకు నిరాశే ఎదురవుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దరఖాస్తులు స్వీకరించడమేనా.. పరిష్కరించడం లేదా...?ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కానీ మణుగూరులో మాత్రం దరఖాస్తులు స్వీకరించిన తర్వాత వాటిపై ఏం జరుగుతుందో దరఖాస్తుదారులకు తెలియని పరిస్థితి నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దరఖాస్తులపై విచారణ జరిగిందా? సంబంధిత శాఖలకు పంపించారా? అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? అనే వివరాలు బాధితులకు అందడం లేదని ఆరోపిస్తున్నారు.

మూడు నెలల లెక్కలు బయటపెట్టగలరా...?

మణుగూరు మండలంలో గత మూడు నెలల ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

1.మూడు నెలల్లో మొత్తం ఎన్ని దరఖాస్తులు అందాయి...?

2.వాటిలో ఎన్ని సమస్యలకు పరిష్కారం చూపించారు...?

3.ఎన్ని దరఖాస్తులు తిరస్కరించారు...? అందుకు గల కారణాలేమిటి...?

4.ఎన్ని ఫిర్యాదులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి...?

5.ప్రతి సోమవారం ఎంతమంది అధికారులు హాజరయ్యారు...?

6.గైర్హాజరైన అధికారులపై ఏమైనా చర్యలు తీసుకున్నారా...?

7.పరిష్కరించినట్లు నమోదు చేసిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో నిజంగా చర్యలు జరిగాయా...?

ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత లేదా?

కలెక్టర్ సార్.. మణుగూరుపై ప్రత్యేక దృష్టి సారించండి...!

ప్రజావాణి అంటే ప్రజల సమస్యలను వినడమే కాదు.. వాటికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది. ప్రజలు ఇచ్చిన అర్జీలు కార్యాలయాల ఫైళ్లలోనే నిద్రపోతే ప్రజావాణి నిర్వహణకు అర్థం ఏమిటి? అధికారుల సమయంతో పాటు ప్రజల విలువైన సమయం కూడా వృథా అవుతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లా కలెక్టర్ గారు మణుగూరు మండల ప్రజావాణి కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, గత మూడు నెలల దరఖాస్తులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని బాధితులు కోరుతున్నారు. పరిష్కరించినట్లు చెబుతున్న సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజావాణిలో అర్జీ ఇచ్చిన ప్రతి పౌరుడికి తన సమస్య పరిష్కారమైందా? లేదా? అనే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రజావాణి ప్రజల గొంతుకగా నిలవాలి తప్ప, అర్జీలు స్వీకరించి పక్కన పెట్టే కార్యక్రమంగా మారకూడదని మణుగూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లి

కలెక్టర్ సార్...మణుగూరు ప్రజల గోడు వినిపిస్తోందా...? ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపిస్తారా...? లేక ప్రజల నిరీక్షణ ఇలాగే కొనసాగుతుందా..? అన్నది వేచి చూడాలి...!

ఇందిరమ్మ ఇళ్లలో ఘనంగా దీపావళి సంబరాలు





కామేపల్లి, నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్లు మంజూరై, గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో సర్పంచ్ ఆరెం అచ్చమ్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు.కార్యక్ర మంలో ముఖ్య అతిథులు గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు పాల్గొని లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరి వారి జీవితాల్లో ఆనందాల వెలుగులు నిండాలన్నదే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం అన్నారు.

ఇందిరమ్మ ఇల్లు పేదింట వెలుగు అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాసిం, ఉపసర్పంచ్ పవన్ కళ్యాణ్, గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కొనివ్వలేదనే మనస్తాపం.. చెరువులో దూకి యువకుడి బలవన్మరణం!

- బెతుపల్లి చెరువులో లభ్యమైన 20 ఏళ్ల యువకుడి మృతదేహం -- మిస్సింగ్ కేసు విషాదాంతం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

సత్తుపల్లి నవంబర్ 09 మీ వార్త ఆర్ సి



సత్తుపల్లిట్రాక్టర్ కొనివ్వలేదనే మనస్తాపంతో ఓ యువకుడు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామనగరం గ్రామ శివారులోని బెతుపల్లి చెరువులో కలంగి ప్రాంతంలో సోమవారం ఉదయం యువకుడి మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా విషాదచాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కడెం సురేష్ కుమారుడు కడెం మనోజ్ (20) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా తనకు ట్రాక్టర్ కొనివ్వాలని తండ్రిని కోరుతున్నాడు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం ట్రాక్టర్ కొనివ్వలేని తండ్రి, వచ్చే సంవత్సరం కొనిస్తానని కుమారుడికి నచ్చజెప్పాడు.ఈ క్రమంలో నవంబర్ 6వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనోజ్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి యువకుడి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేపట్టారు.

ఇదిలా ఉండగా..నవంబర్ 9వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో వుకే శివ అనే వ్యక్తి ఫోన్ చేసి బెతుపల్లి చెరువులో మనోజ్ మృతదేహం ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మనోజ్‌గా గుర్తించారు.

ట్రాక్టర్ కొనివ్వలేకపోయిన తండ్రి చెప్పిన మాటలతో మనస్తాపానికి గురై మనోజ్ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు

అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ ఎక్స్కర్ ను విజిట్ చేసిన కొమ్మినేపల్లి పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు





కామేపల్లి, నవంబర్ 9 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పీఎం శ్రీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ ఎక్స్కర్ ను విజిట్ చేశారు.అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నాయి.పాఠశాలకు చెందిన 8,9,10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు 79 మంది,హెచ్ఎం పి.జ్యోతి 14 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి ఒకేషనల్ ఫీల్డ్ విజిట్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల కేంద్రంలో ఉన్న బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ ని సందర్శించారు.హెచ్ఎం పి. జ్యోతి విజ్ఞప్తి మేరకు కళాశాల ప్రొఫెసర్ ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ చేశారు.ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ సందర్భంగా మిరప, బెండ,మినుము, అరికెలు వరి, పెసర ,ఫ్యాషన్ ఫ్రూట్స్ సాగు చేసే విధానం ఫెర్టిలైజర్లు ఉపయోగించకుండా కేవలం ఆర్గానిక్ పద్ధతిలో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట, దిగుబడి తక్కువ ఖర్చుతో పంటలు పండించే విధానాన్ని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.అదే విధంగా ప్రొఫెసర్ తెగులు నివారణకు కావలసిన సేంద్రియ ఎరువులను తయారు చేసే విధానాన్ని, పుట్టగొడుగుల పెంపకం, వేరు పురుగుల నివారణకు సేంద్రీయ ఎరువులు,వర్మి కంపోస్టు తయారీ విధానం వల్లన పంటలకు ఉపయోగపడే విధానం, కీటకాల సంరక్షణ దాదాపు 200 ఎకరాల విస్తీర్ణంలో రకరకాల మొక్కలు చెట్లు అన్ని క్షేత్రస్థాయి సంరక్షణలో వివరించడం జరిగింది. అనంతరం వారు తిరిగి పాఠశాలకు చేరుకోవడం జరిగింది.

అవుసులపల్లిలో పోలీసుల విస్తృత తనిఖీలు..

75 వాహనాలు స్వాధీనం



మెదక్ : నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుసులపల్లి గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో 90 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు, రెండు బొలెరోలు, నాలుగు ఆటోలను కలిపి మొత్తం 75 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిని పరిశీలించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో వేలిముద్రలను సేకరించి పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతాల వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చిన్న దూరమైనా హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, స్ట్రాప్ బిగించుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు బాలికతో ఆమె అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకున్నా పోక్సో చట్టం ప్రకారం నేరమేనని, నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని, వారి భద్రత, నేరాల నియంత్రణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామస్థులకు అందుబాటులో ఉండేందుకు వీఓపీ ఏఎస్ఐ విఠల్‌ను నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో స్నేహం పేరుతో మోసం

కిలోల కొద్దీ బంగారం, వెండి చోరీ
స్నేహితురాలిని నమ్మించి ఆమె పిన్ని ఇంట్లో భారీ చోరీ
నిందితుడు కాలేజీ వార్డెన్ చంద్రశేఖర్‌గా గుర్తింపు
సుమారు అరకిలో బంగారం, మూడు కిలోల వెండి అపహరణ
నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు...



హైదరాబాద్ : బంగారం, నగదు స్వాధీనంస్నేహం పేరుతో నమ్మించి భారీ చోరీకి పాల్పడిన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. తన స్నేహితురాలి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఓ యువకుడు, ఆమె పిన్ని ఇంట్లో ఏకంగా అర కిలోకు పైగా బంగారం, మూడు కిలోల వెండి ఆభరణాలను అపహరించాడు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని నుంచి భారీగా బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఒక కళాశాలలో వార్డెన్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌కు, అదే కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థినితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆమె పిన్ని కుమారి మానే పద్మావతి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారం ఉన్నట్లు నిందితుడు గుర్తించాడు. తనకు అప్పులు ఉన్నాయని, బంగారం తాకట్టు పెట్టి తీర్చేసి తిరిగి ఇచ్చేస్తానని ఆ విద్యార్థినిని నమ్మించి, ఆమె వద్ద నుంచి ఇంటి తాళాలు సంపాదించాడు. గత అక్టోబరు 20న పద్మావతి తన ఇంటికి తాళం వేసి మార్కెట్‌కు వెళ్లిన సమయంలో చంద్రశేఖర్ ఈ చోరీకి తెగబడ్డాడు. ఇంట్లోని 556 గ్రాముల బంగారం, 2.9 కిలోల వెండి వస్తువులను దోచుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. బాధితురాలి సోదరి కుమార్తె ద్వారా చంద్రశేఖర్‌పై అనుమానం వ్యక్తమైంది. దీంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు, నిందితుడిని తిరుమలగిరిలో అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అపహరించిన బంగారంలో కొంత భాగాన్ని గుంటూరు, చార్మినార్ ప్రాంతాల్లో విక్రయించి రూ.25 లక్షలు పొందినట్లు వెల్లడించాడు. నిందితుడి నుంచి 429 గ్రాముల బంగారం, రూ.25 లక్షల నగదు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

భద్రాద్రి 24 క్రాఫ్ట్స్ యూనియన్ సోలో డాన్స్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు గారు, తనయుడు వనమా రాఘవేంద్రరావు గారు

ఇల్లందు ,నవంబర్ 9.మీ వార్త ప్రతినిధి



భద్రాద్రి 24 క్రాఫ్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సోలో డాన్స్ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు గారు, తనయుడు వనమా రాఘవేంద్రరావు గారు ఈరోజు వారి నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు.లి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి నృత్య పోటీలు నిర్వహించడం అభినందనీయమని, కళాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇటువంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భద్రాద్రి 24 క్రాఫ్ట్స్ యూనియన్ చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కడారి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నృత్య కళాకారులకు ఒక మంచి వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్రస్థాయి సోలో డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాకారుల ప్రతిభను వెలికితీయడంతో పాటు వారికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడమే యూనియన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భద్రాద్రి 24 క్రాఫ్ట్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కడారి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కార్తీక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల అభివృద్ధి కోసం భద్రాద్రి 24 క్రాఫ్ట్స్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ : దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురు చేస్తున్న పొన్నం కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి..కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు యజమాని పొన్నం కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ బట్టలు పెట్టే స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సందర్భంగా లబ్దిదారు ఇంట్లో క్రాకర్స్ కాల్చి బాణసంచా పేల్చి ఘనంగా దీపావళి జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్ లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలను ప్రజా పాలన ప్రభుత్వంలో సాకారం చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది ఈ దీపావళి పండుగను మా ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలుహుస్నాబాద్ పట్టణంలో కోమల సమ్మయ్య ఇందిరమ్మ ఇంట్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నాం. ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి 2500 పైగా ఇళ్లు పూర్తయ్యాయి.500 గుడిసెల స్థానంలో ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో 1,000 ఇళ్లకు మంజూరు అయ్యాయిఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం
టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..
వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:
మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. 1969లో నక్సల్బరి ఉద్యమంతో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఎందరో విప్లవకారులు ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. ప్రజల విముక్తి కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరుల త్యాగాలు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

భాగ్యనగర్ తండాలో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యం

వర్షాల నేపథ్యంలో వ్యాధుల నివారణకు గ్రామవ్యాప్తంగా బ్లీచింగ్ చల్లింపు..
ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం:
సర్పంచ్ బానోత్ హీరాలాల్

కారేపల్లి : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పారిశుద్ధ్య పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, ప్రజారోగ్య పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాల అనంతరం ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామంలో నిరంతరం పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, నంద, రమేష్, రాందాస్, గణేష్, రాధా, లకన్, రాకేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి ఆఫర్ పేరుతో సైబర్ మోసాల వల..

ప్రజలూ తస్మాత్ జాగ్రత్త
ఎయిర్‌టెల్ పేరుతో రూ.2 వేల నకిలీ కానుక..
లింక్ తెరిస్తే బ్యాంకు ఖాతాలకు ముప్పు..
అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ సూచన

కారేపల్లి : పండుగల వేళ ప్రజలకు ఉచిత కానుకల ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నునావత్ సాగర్ తెలిపారు. దీపావళి కానుకగా ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ రూ.2,000 నగదు అందిస్తోందంటూ వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న సందేశాలు నకిలీవని పేర్కొన్నారు. ఇలాంటి సందేశాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ఉచిత కానుకల మాటున మోసం..ఎయిర్‌టెల్ పేరుతో వస్తున్న లింక్‌లకు ఆ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు. గుర్తుతెలియని లింక్‌లను తెరిస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాల సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరే ప్రమాదం ఉందన్నారు. ఉచిత నగదు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని తెలిపారు.

వైరా నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి : వెలుగుల పండుగ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు.దీపావళి అనేది కేవలం దీపాలు వెలిగించి సంబరాలు చేసుకునే పండుగ మాత్రమే కాదని, మనిషిలోని అహంకారం, అసూయ, ద్వేషం, చెడు ఆలోచనలను తొలగించుకొని ప్రేమ, మానవత్వం, ధర్మం, సత్యం అనే సద్గుణాలను ఆచరించాలనే గొప్ప సందేశాన్ని అందించే పర్వదినమని తెలిపారు. శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికిన ఆనందోత్సవాలకు దీపావళి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, నూతనోత్సాహం నింపాలని, ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, సోదరభావం, ఐకమత్యం మరింత బలోపేతం కావాలని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు.వైరా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, పేద ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జానకి నగర్‌లో వైభవంగా శ్రీ కాళికాదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు

మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు,హోమాలు.
పెద్ద సంఖ్యలో పాల్గొననున్న భక్తులు

సూర్యాపేట : దీపావళి పండుగను పురస్కరించుకొని చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయం వద్ద మూడు రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో ఈ జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పవిత్ర జాతర మహోత్సవాలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: దేవాలయ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు బట్టు శ్రీనివాస్, బట్టు రమణ, బట్టు రమేష్, బట్టు కరంచంద్, రత్నావత్ తిరుమల, కోశాధికారి డుంగ్రోత్ లాలు, ప్రధాన కార్యదర్శులు బట్టు అభిషేక్, బట్టు కేవల్ పంతు, సహాయ కార్యదర్శి బట్టు సక్రు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.